19నుంచి మేడారానికి ఆర్టీసీ బస్సులు

- జనగామ డీఎం జ్యోత్స్న
- స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ పరిశీలన

స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ పరిసరాలను పరిశీలిస్తున్న జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 13 : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం ఈ నెల 19వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సులు నడుపనున్నట్లు జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండు పరిసరాలను కంట్రోలర్ రఘువీర్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్‌లో 50 బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. చుట్టు పక్కల మండలాల భక్తులు ఇక్కడి నుంచే మేడారం వెళ్తారని ఆమె వివరించారు. 2022లో జరిగిన సమ్మక్క జాతరకు ఇక్కడి నుంచి 150 ట్రిప్పులను నడిపించామని, ఈసారి 200కు పైగా ట్రిప్పులు నడుపుతామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నందున పెద్ద ఎత్తున తరలివెళ్తారని భావిస్తున్నట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి మేడారం వరకు టికెట్ ధర పెద్దలకు రూ.310, పిల్లలకు రూ.180, జనగామ నుంచి డిలక్స్ బస్సులకు రూ.420, పిల్లలకు రూ.240, సూపర్ లగ్జరీ రూ.500, పిల్లలకు రూ.290, రాజధాని రూ.650, పిల్లలకు రూ.520, గరుడ ప్లస్ రూ.750, పిల్లలకు రూ.590 చార్జీ ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సురేందర్‌గౌడ్, టీబీఎస్ రెడ్డి, జే శ్రీనివాస్, సందీప్ పాల్గొన్నారు.



బచ్చన్నపేటలో సీసీ రోడ్డు వేయిస్తున్న ఎంపీపీ నాగజ్యోతికృష్ణంరాజు

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎంపీపీ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 13 : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఎస్ఎఫ్‌సీ నిధులు రూ.4లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీటీసీల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. శ్మశానవాటికలు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, చెత్త తరలింపునకు డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేశామన్నారు. చెరువులను గోదావరి జలాలతో నింపామన్నారు. 'మిషన్ భగీరథ'తో ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, పోచన్నపేట ఎంపీటీసీ మామిడి అరుణాబాలయ్య, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రఘునాథపల్లి నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తరిగొప్పుల నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- ఊరూరు నుంచి వాహనాల్లో వెళ్లిన నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరసన

దేవరుప్పుల నుంచి నల్లగొండ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

దేవరుప్పుల : కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను పరిరక్షించాలని కోరుతూ నల్లగొండలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు వాహనాల్లో వెళ్లారు. వీరిలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ మల్లేశం, జడ్పీటీసీ పల్లా భార్గవీసుందర్‌రామిరెడ్డి, నాయకులు చింత రవి, కొల్లూరు సోమయ్య, అనంతోజు కృష్ణమూర్తి, వంగ అర్జున్, తీగల సత్తయ్య, గండిపెల్లి యాకయ్య, మైదం జోగేశ్వర్, సుడిగెల హనుమంతు, తాటిపెల్లి మహేశ్, కొండాజీ, బస్వ వెంకన్న, వర్రె మధు, చిలుకాని రాజు, ఎడమ నర్సింహారెడ్డి, ఆనంద్, లాల్, రవి, గిరి యాదవ్, తిరుమలేశ్, ఎర్రయ్య, నర్సింహాస్వామి ఉన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : నల్లగొండలో నిర్వహించిన బీఆర్ఎస్ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వాహనాలను మాజీ జడ్పీటీసీ, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. రాంబాబు మాట్లాడుతూ మండలం నుంచి 500 మందికిపైగా తరలివెళ్లినట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్, మాజీ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, నాయకులు మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, నాయకులు చెంచు రమేశ్, నామాల బుచ్చయ్య, వడ్లకొండ శివప్రసాద్, మోడు తిరుపతి, నీల ఆగయ్య, రేసు కుమార్, ఉమ్మగోని ఉప్పలయ్య, శంకరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తరలిగొప్పలలో..

తరిగొప్పుల : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది కార్యకర్తలు నల్లగొండ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా జూంలాల్‌నాయక్, తుపాకుల మంగ, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మండల కోర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, భూస యాదయ్య, సత్తయ్య, అంకం రాజారాం, మాజీ సర్పంచులు దామెర ప్రభుదాస్, అర్జుల రమ, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, అమిరిశెట్టి వీరేందర్, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్, కాతా టోని పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : నల్లగొండ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వీరిలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : నల్లగొండలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు నరేందర్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ ఉన్నారు. నీటి వాటాలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిని ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ నిర్వహించారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి, జిల్లా సందీప్, బొమ్మెన సందీప్, గుర్రాల అనిల్‌రెడ్డి, షబ్బీర్, బాల్‌రెడ్డి, స్వామి, ఆజాం, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, ఉపేందర్ రెడ్డి, జావీద్, సిద్ధులు, కనుకయ్య, ముశిని రాజుగౌడ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : నల్లగొండలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు. వీరిలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, ఎండీ సర్వర్‌ఖాన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, తాడెం రవి, ఇమ్మడి ప్రకాశ్, ఘనపురం సురేశ్, చింతకింది ఉపేందర్, పులి ఐలోని, రాగం కొమురెల్లి, ముత్తినేని కరుణాకర్, నక్క నాగయ్య, గాదెపాక శ్రీనివాస్, పూజరి మధు, బానోత్ శంకర్ ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : నల్లగొండలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు కొడకండ్ల మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు తరలివెళ్లారు. వీరిలో మండల అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతీరవీంద్రగాంధీనాయక్, అభిమాన్ గాంధీనాయక్, వెంకటేశ్వర్‌రావు, బాకీ ప్రేమ్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కుమార్, పీ నరేశ్, డీ సతీశ్, డీ యాదగిరి, బీ కనకయ్య, రాజ్‌కుమార్, వెంకన్న, రాజన్న, డీ వీరన్న, ఎం మధు, తుకారాం, రణధీర్, శ్యామ్ ఉన్నారు.

నర్మెట నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట నుంచి వెళ్తున్న గులాబీ శ్రేణులు

కొడకండ్ల నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **SHAIK AKBAR ALI, S/o. SHAIK FAREETH** (New name), previously called **SHEIK AKBAR ALI, S/o. SHEIK FAREETH** (Old name), R/o.: H.No. 19-11-239/1, Shambhunipet, Khila Warangal(M), Warangal Dist-506005, Telangana, India and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

I, **EMMADI SATEESH KUMAR** (Old Name), **S/o. EMMADI DASU,** R/o. 2-8-277/1, Waddepally, Hanmakonda Dist.- 506370, T.S., India., Have Changed My Name as **SATHEESH KUMAR.E.** (New Name), **S/o. EMMADI DASU.**
NTW-5690

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

LOANS

★వ్యక్తిగత, వృవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME

I, **KONA RATHNAMALA** (New Name), previously called **KONBOINA RATHNAMALA** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA SRIKAR** (New Name), previously called **KONBOINA SRIKER** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA SRIKAR, S/o. KONA PRABHAKAR** (New Name), previously called **KONBOINA PRABHAKAR** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME

I, **KONA KALPANA** (New Name), previously called **KONBOINA KALPANA** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కొట్లాడి ప్రాజెక్టులు తెచ్చిందే కేసీఆర్

- కేంద్రానికి అప్పనంగా ఇచ్చింది కాంగ్రెస్ సర్కారు
- కృష్ణా జలాల సాధనకు ఉద్యమిస్తాం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నల్లగొండకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, ఫిబ్రవరి13: తెలంగాణలో నీటి గోస తీర్చేందుకు కొట్లాడి ప్రాజెక్టులు తెచ్చింది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని, వీటిని కేంద్రానికి అప్పనంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కృష్ణా జలాల నిర్వహణ బాధ్యతను కేఆర్ఎంబీకి కాంగ్రెస్ సర్కారు అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం నల్లగొండలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు జనగామ నియోజకవర్గం నుంచి సుమారు ఐదు వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్ పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. రైతాంగానికి సాగునీరు, ఉచిత విద్యుత్ అందించిన నేత కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం 2001నుంచి 2014వరకు తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లలో అనేక ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిందన్నారు. ఈ క్రమంలో కృష్ణా జలాల నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు. చంద్రబాబునాయుడి డైరెక్షన్‌లో ఏకపక్షంగా ఆంధ్రాకు ఉపయోగపడేలా సీఎం రేవంత్‌రెడ్డి కృష్ణా జలాల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పజెప్పి ఆ పాపాన్ని బీఆర్ఎస్‌పై మోపే ప్రయత్నం చేస్తున్నాడని పల్లా విమర్శించారు. నల్లగొండ సభ ఏర్పాటు చేయగానే భయపడి హడావిడిగా అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం కృష్ణా పరివాహక ప్రాంతంలో తెలంగాణ భూమి ఎంతున్నది, కరువు ప్రాంతాలు, నీటి అవసరాలు పరిశీలించి 50-50శాతం, లేదా 62-38 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 811టీఎంసీల్లో ప్రాజెక్టుల వారీగా ఏపీకి 512టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల వినియోగం ఆధారంగా లెక్కలు చూపారని తెలిపారు. నాడు పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచింది కాంగ్రెస్ పాలనలోనే అన్నారు. దీనికి వ్యతిరేకంగా నాడు 40రోజులు అసెంబ్లీని టీఆర్ఎస్ స్తంభింపజేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను అప్పగిస్తుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీలు మేకల కళింగరాజు, బద్దిపడిగె కృష్ణారెడ్డి, కరుణాకర్, జడ్పీటీసీలు మాలోత్ శ్రీనివాస్, నిమ్మతి దీపిక, సిద్దప్ప, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, మార్కెట్ మాజీ చైర్మన్లు బాల్దె సిద్ధిలింగం, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ, మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, చంద్రారెడ్డి, చినబోయిన రేఖ, మానస, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, బొల్లం శారద, జార్జిరెడ్డి, నాయకులు జనగామ వీరేందర్ రెడ్డి, పసుల ఎబెల్, గద్దల నర్సింగరావు, శ్రీధర్‌రెడ్డి, రావెల రవి, బండ యాదగిరిరెడ్డి, చందు, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

15నుంచి జనగామలో వాలీబాల్ పోటీలు

జనగామ రూరల్, ఫిబ్రవరి13 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈనెల 15నుంచి 17వ తేదీ వరకు జనగామ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. యూత్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జాతర పనులను త్వరగా పూర్తి చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 13 : వనదేవతల జాతర సమీపిస్తున్నా ఇప్పగూడెం శివారు చింతగట్టు సమ్మక్క జాతర పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి మునిగల రమేశ్ ఆరోపించారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి జాతర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరిగే చింతగట్టు సమ్మక్క జాతరకు సుమారు నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని తెలిపారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యంతోపాటు శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, మంద ఇలిషన్, ఈదు నూరి యాకయ్య, కత్తుల రాజు, కుర్ర ఉప్పలయ్య, పొలుసు రమేశ్ పాల్గొన్నారు.

మరమ్మతులు చేయని వాటర్ ట్యాంక్‌ను చూపుతున్న నాయకులు

'కార్మికుల బిల్లులు విడుదల చేయాలి'

జనగామ రూరల్, ఫిబ్రవరి13: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికుల బిల్లులు విడుదల చేయాలని పలువురు కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఖలిదాబేగం, వాణి, కళావతి, నాగమ్మ, మంజుల, యాదమ్మ, సువర్ణ, రేణుక పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

జనగామ రూరల్, ఫిబ్రవరి 13 : జిల్లా కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పల్లాకు ఘన స్వాగతం పలికారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో ఏబీవీ జయకేతనం

జనగామ రూరల్, ఫిబ్రవరి 13 : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జనగామలోని ఏబీవీ జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. కళాశాల నుంచి 65మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వీరిలో 75 శాతం మంది క్వాలీఫై అయ్యారు. ఇందులో ఎనిమిది మంది విద్యార్థులకు వరంగల్‌లోని నిట్‌లో సీట్లు లభించే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ కనకరాజు విలేకరులకు తెలిపారు.

హత్యాయత్నం ఘటనలో ఇద్దరి అరెస్టు

నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 13 : హత్యాయత్నం ఘటనలో నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్సై మోడెం సాయి ప్రసన్నకుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన గుట్టి భిక్షపతికి ఇదే గ్రామానికి చెందిన బంధువులు మజ్జిగ వీరస్వామి, యాదగిరితో కొంత కాలంగా భూతగాదాలున్నాయి. ఈ క్రమంలో వీరు భిక్షప తిని చంపేందుకు పథకం రూపొందించి సోమవారం గొడ్డలితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి భిక్షపతిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. బాధితుడి మేనల్లుడు జోగు సాయికుమార్ ఫిర్యాదు మేరకు మజ్జిగ వీరస్వామి, యాదగిరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మహేందర్‌రెడ్డి చెప్పారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే రౌడీషీట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కేసులో ప్రతిభ కనబ రిచిన ఎస్సై సాయి ప్రసన్నకుమార్, కానిస్టేబుల్స్ రాజేందర్, నరేశ్‌ను ఆయన అభినందించారు.

అడవి పందులను రక్షించిన అధికారులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 13: ప్రమాదవశాత్తు బావిలో పడిన అడవి పందులను అటవీశాఖ అధికారులు రక్షించి వాటిని అడవిలోకి వదిలిన ఘటన మేకలగట్టులో మంగళవారం చోటుచేసుకుంది. ఎఫ్ఆర్‌వో కొండల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేకలగట్టుకు చెందిన వేల్పుల లక్ష్మికి సంబంధించిన వ్యవసాయ బావిలో ఏడు అడవి పందులు ప్రమాదవశాత్తు పడ్డాయి. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వచ్చారు. వాటిని బయటకు తీసి గాయపడిన అడవి పందులను రఘునాథపల్లి పశువైద్యశాలలో చికిత్స చేయించి అడవిలోకి వదిలేశారు. కొండల్‌రెడ్డి మాట్లాడుతూ అటవీ జంతువులకు హాని కలిగించినా, చంపినా చట్ట ప్రకారం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇజాజ్, హిమద్, రమేశ్ పాల్గొన్నారు.

అడవి పందులను ఆసుపత్రికి తరలిస్తున్న అటవీశాఖ అధికారులు

'కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి'

పాలకుర్తి, ఫిబ్రవరి13: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం పిలుపునిచ్చారు. ఈ నెల 16న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని బమ్మెరలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఇంటింటికీ ప్రచారం చేశారు. సోమ సత్యం మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం యత్నిస్తున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు పోరాటం చేయాలని ఆయన కోరార